01ATP26F_01ATP26F.qxd 26-11-2023 PM 10:52 Page 1




అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

సోమవారం 27 నవంబర్ 2023 పేజీలు : 04


# ప్రతి స్కీం వెనుక పెద్ద స్కామే..



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న కందికుంట వెంకట ప్రసాద్

**- నిరుద్యోగ యువత.. విద్యార్థులను మోసం చేసిన వైకాపా**
**- మైనార్టీ విద్యార్థులను నిలువునా ముంచారు**
**- రాష్ట్రంలో విచ్చల విడిగా గంజాయి విక్రయాలు**
**- ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడతాం**
**- మీడియా సమావేశంలో కందికుంట వెంకట ప్రసాద్**

**కదిరి, నవంబర్ 26 ప్రభాతవార్త**

వైకాపా ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి స్కీం వెనుక పెద్ద కుంభకోనాలు, స్కాంలే ఉంటాయని దమ్ము, ధైర్యం ఉంటే ఎక్కడైనా చర్చకు సిద్ధమని టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాజీ ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ సవాల్ విసిరారు. ఆదివారం పట్టణంలో ఆయన నివాసంలో ఏ ర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టేందుకు వేదికను ఏర్పాటు చేసే విధంగా చేసిన స్థానిక ప్రజా ప్రతినిధికి ధన్యవాదాలు అని తెలిపారు. వ్యక్తిగతంగా విమర్శలు చేసినా పట్టించుకోమని, ప్రజల విజ్ఞతకు వదిలేస్తామన్నారు. నాలుగున్నర సంవత్స రాలుగా అధికారంలో ఉన్న వైకాపా సంక్షేమం, విదా ్యర్థుల పట్ల ప్రత్యేకమైన శ్రద్ధ పౌష్టికాహారం అందించే విధానం చాలా గొప్పగా చేస్తున్నామని, ముఖ్యమంత్రి నుంచి స్థానిక ప్రజా ప్రతినిధి వరకు తెలుపుతున్నారని, గొప్పలు చెప్పే ప్రజా ప్రతినిధులకు ఒక్కటే ప్రశ్నిస్తున్నామని, ప్రతి స్కీం వెనుక కుంభకోణాలు, స్కాంలు పాల్పడుతున్నారని ఆరోపణలు గుప్పించారు. జగనన్న విద్యా దీవెన అమలు పర్చడంలో వైకాపా సర్కారు పూర్తి స్థాయిలో వైఫల్యం చెందిందన్నారు. గత ప్రభుత్వంలో అమలు పర్చిన ఫీజు రీయెంబర్స్ మెంట్ అటకెక్కిందని, నాడు నేడు కార్యక్రమం ద్వారా పాఠశాలలు మూసేస్తున్నారని, ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున బిల్లులు చేసుకుని అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారని దు య్యబట్టారు. జగనన్న విద్యా దీవెన ద్వారా విద్యార్థులు ఏం కోల్పోతున్నారో ఆధారాలతో సహా తెలియజేస్తామన్నారు. ఈ పథకంలో కేంద్ర ప్రభుత్వం వాటా ఉంటుందని, రాష్ట్ర ఖజానా నుంచి 12వేల రూపాయలు ఉంటుందని మరో 10వేలు కేంద్ర వాటా ఉంటుందన్నారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం మాత్రం 12వేల రూపాయలు మాత్రమే అందజేస్తూ అందులో కూడా చివరి క్వార్టర్ అమౌంట్‌ను ఇవ్వలేదని ఆరోపించారు. ముస్లిం మైనార్టీ విద్యార్థులను మోసం చేస్తున్నారని తెలిపారు. వైకాపా ప్రభుత్వం అనుసరిస్తున్న తీరును మైనార్టీ విద్యార్థులు ఆలోచించుకోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వం 10వేల రూపాయలు అందజేస్తోందని అందులో 8625 రూపాయలు ఇస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వం మాత్రం ఒక్క రూపాయి కూడా ఇవ్వడం లేదని, కేంద్ర ప్రభుత్వం ఇచ్చే డబ్బులోనే కోతలు విధిస్తున్నారని ఈ విషయాన్ని మైనార్టీ విద్యార్థులు ఆలోచించుకోవాలన్నారు. వసతి దీవెన పేరు మీద ప్రతి నయాపైసా కేంద్ర ప్రభుత్వమే అమలు చేస్తోందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులను కూడా వైకాపా సర్కార్ మోసం చేస్తోందన్నారు. ప్రచారాలు చేసుకుంటున్న వైకాపా ఇందుకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగ యువత విద్యార్థులకు ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రతి యేటా జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని ఎన్నికల ముందు ప్రగల్బాలు పలికిన వైకాపా ఎందుకు ఆ హామీని విస్మరించారో తెలపాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో పూర్తి స్థాయిలో వైఫల్యం చెందారని, ఇలాంటి ప్రభుత్వం అవసరమా అని ప్రశ్నించారు. విచ్చల విడిగా రాష్ట్రంలో గంజాయి విక్రయాలు కొనసాగుతుండటంతో యువత మత్తులో జోగుతున్నారని, కదిరిలో కూడా గంజాయి విచ్చల విడిగా అమ్మకాలు చేస్తున్నా కల్లు మూసుకుని పోయారని, ఎందుకు మేలుకోలేదో తెలపాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 8వ తరగతి విద్యార్థులు 3 లక్షల మంది ఉన్నారని, అమ్మఒడి పథకం ద్వారా 13వేల రూపాయలు అందజేయాల్సి ఉండగా బైజ్యూస్ ట్యాబ్‌ను అందజేస్తున్నారని, ఆ ట్యాబ్ ధర మార్కెట్‌లో 7వేలు ఉందని, ఈ పథకంలో 6వేలు స్కాం చేశారని ఆరోపించారు. గత ప్రభుత్వ హయాంలో డిగ్రీ కళాశాలల్లో స్కిల్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ ద్వారా శిక్షణా కార్యక్రమంలు నిర్వహించేవారని వైకాపా సర్కార్ మూసివేసిందని ఈ కార్యక్రమం చేసినటువంటి చంద్రబాబునాయుడును అక్రమంగా అరెస్టు చేయడం సిగ్గు చేటు అన్నారు. ఇన్ని రకాలుగా యువత మైనార్టీల విషయంలో లోపాలు ఉన్నా కూడా ప్రతిపక్ష పార్టీగా ప్రశ్నిస్తున్నామని పాలక పక్షం కూడా బాధ్యత తీసుకోవాలని సూచించారు. రాష్ట్రంలో ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలేసిన ప్రభుత్వ వైపల్యాలపై ప్రశ్నిస్తూనే ఉంటామని స్థానిక ప్రజా ప్రతినిధి కాక బాధ్యత ఎంత ఉందో ప్రతి రోజు తెలియజేస్తామన్నారు. వ్యక్తిగతంగా విమర్శించిన నిర్మాణాత్మకంగా వ్యవహరిస్తామని వారు చేసే విమర్శలను ప్రజల ఆలోచనకు వదిలేస్తామన్నారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరిస్తామని 30 ఏళ్లలో ఎవరూ చేయని అభివృద్ధి అని గొప్పలు చె ప్పుకునే వారికి ఆధారాలతో సహా సమాధానాలు చెబుతామన్నారు. నియోజకవర్గంలో 20 ఏళ్లుగా ప్రజలకు ఎవరు చేసినారో అవసరాలకు రాజకీయాలు ఎవరు చేశారో పూర్తి స్థాయిలో వివరిస్తామని నిర్ణయాధికారం ప్రజలకే వదిలేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పథకాలను సద్వినియోగం చేసుకుంటూ అభివృద్ధిని సాధించండి

**- ఖాదర్‌పేట వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి**




సభలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి.



ప్రతిజ్ఞ చేయిస్తున్న జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి.



ఆదర్శరైతును సన్మానిస్తున్న జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి



విద్యార్థినిలతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి.

**పామిడి, నవంబర్ 26 ప్రభాతవార్త**

ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకుంటూ అభివృద్ధి సాధించాలని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి ప్రజలకు పిలుపునిచ్చారు. మండల పరిదిలోని ఖాదర్‌పేట గ్రామంలో ఆదివారం నిర్వహించిన వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి భారత రాజ్యాంగ దినోత్స వాన్ని పురస్కరించుకుని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 17 రకాల పథకాలపై అవగాహణ కల్పించాలన్నదే వికసిత్ భారత్ సంకల్పయాత్ర ముఖ్యఉద్దేశ్యం అన్నారు. ఆయుసా ్మన్ భారత్, మిషన్ వాత్స ల్య, ప్రతిఒక్కరికీ హెల్త్ కార్డుల మంజూరు, ప్రజాపంపిణీ వ్యవస్థ ఇతరత్ర పథకాల అమలుపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించిందని తద్వార ఈప్రాంతానికి అవసరానికి తగినట్లు పథకాలను అమలు చేయటం జరుగుతుందన్నారు. ఆర్హత కలిగిన అందరికీ రైస్ కార్డులు ఉన్నాయా.. ఇంటింటికి రేషన్ అందుతుందా.. అంటూ లబ్దిదారులకు అందని పక్షంలో వారు ఈకార్యక్రమంలో తమ పేర్లను నమోదు చేసుకోవటం ద్వార లబ్ది పొందవచ్చిన్నారు. జాతీయ గ్రామీణ ఉపాదిహామి పథకం ద్వార ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ ఇస్తూ కూలీలకు పనులను కల్పించటం జరుగుతుందని జాబ్‌కార్డును తీసుకోని వారికి కార్డులను అందించే అవకాశం ఇస్తామని తెలిపారు. సాయిల్ హెల్త్‌కార్డు, ఏటిఎం, మోడల్, డ్రోన్ ద్వార సాగు వంటి వాటిపై రైతులకు అవగాహణ కల్పించాలని అక్కడి అధికారులకు సూచించారు. జల్‌జీవన్‌మిషన్ పథకం కింద ఇంటింటికి కులాయిని ఏర్పాటు చేయటం, భీమా పథకాలపై ప్రజల్లో అవగాహణ తీసుకొస్తూ ప్రతి గ్రామపంచాయతీలో వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమాన్ని నిర్వహించటం జరుగుతుందని అందువల్ల కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై అవగాహణ పెంచుకుని వాటిని సద్వినియోగం చేసుకుని అభివృద్ధి సాధించాల్సిన అవసరం ఎంతైనావుందన్నారు.

### అంబేద్కర్ అందించిన రాజ్యాంగం అందరికీ ఎనలేని సంపద

భారతదేశానికి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగం అందరికీ ఎనలేని సంపద అని జిల్లా కలెక ్టర్ ఎం.గౌతమి పేర్కొన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత అనేకమంది వీరులు ఈ పుణ్యభూమిపై పుట్టి పెరిగిన మనందరికీ ఆదర్శంగా నిలిచారని వారి సేవలను కొనియాడారు. ఎందరో మహానుభావుల త్యాగఫలంతో మనందరం ఈరోజు స్వాతంత్ర్యాన్ని అనుభవిస్తున్నామని అలాంటి మహోన్నతులను మరువకుండా వారిని స్మరించుకుంటూనే వారి ఆశయాలను మన భావితరాలకు వివరించాలని కోరారు. మహోన్నతుడైన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగ స్వాతంత్ర్యం ఇచ్చ ఏళ్ళు గడిచినప్పటికీ ఎక్కడా మార్పులు చేసుకోవాల్సిన అవసరం రాలేదని తెలియజేస్తూ రాజ్యాంగాన్ని అమలు చేస్తూ ప్రజాస్వామ్య వ్యవస్థను ప్రశాంతంగా నడపగలుగుతున్నామని ఇది గర్వించదగ్గ విషయం అన్నారు. బిన్నత్వంలో ఏకత్వం అనే నినాదంతో మనకిచ్చిన స్వాతంత్ర్యానికి ఏమాత్రం భంగం కలుగకుండా ప్రశాంతంగా జీవిస్తున్నాం అంటూ అందుకు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగం ముఖ్యకారణమని తెలియజేస్తూ రాజ్యాంగంతో అభివృద్ధి చెందిన మన దేశం అనేక దేశాలతో పోటీ పడుతోందని త్వరలోనే భారతదేశం కూడా అభివృద్ధి చెందిన దేశంగా డిక్లేర్ చేసుకునే దిశగా అడుగులు వేస్తున్నామని వివరించారు. విద్యతోనే దేశాభివృద్ధి సాద్యం అవుతుందని అందువల్ల ప్రతిఒక్కరూ 5-18 ఏళ్ళ పిల్లలందరినీ తప్పకుండా బడికి కళాశాలలకు పంపించాలని కోరారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని మంచి భవిష్యత్తును సాధించాలని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి ప్రజలకు తెలియజేశారు. అనంతరం ఆదర్శరైతులను సన్మానించి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై ఆయాశాఖల అధికారులు ప్రజలకు అవగాహణ కల్పించారు. ఈకార్యక్రమంలో ఏడిసిసి బ్యాంకు చైర్‌పర్సన్ లిఖిత, ఆర్డీఓ శ్రీనివాసులురెడ్డి, డిపీఓ ప్రభాకర్‌రావు, వ్యవసాయశాఖ జేడి ఉమామహేశ్వరమ్మ, ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, మెప్మా పిడి విజయలక్ష్మి, డిఎంహెచ్ఓ డాక్టర్ ఈ.బి.దేవి, డిఎస్ఓ శోభారాణి, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల మేనేజర్ నాగరాజు, సోషల్ వెల్ఫేర్ జేడి మధుసూదన్‌రావు, డిటిడబ్ల్యూ ఓ అన్నాదొర, హార్టికల్చర్ డిడి రఘునాథ్‌రెడ్డి, ఏపిఎంఐపి పిడి ఫిరోజ్‌ఖాన్, డిఈఓ నాగరాజ్, వికలాంగుల సంక్షేమశాఖ ఏడి రసూల్, జిల్లా మైనార్టీ వేల్ఫేర్ అధికారి మహమ్మద్‌రఫీ, డిఐఓ యుగంధర, ఎంపిడిఓ ప్రభాకర్, ఈఓఆర్‌డి శశికళ, డిప్యూటీ తహాశీల్దార్ లక్ష్మినారాయణరెడ్డి, మండల వ్యవసాయ అధికారిణి లీనా వసుంధర, ఎంఈఓ జయానాయక్ తదితరులు పాల్గొన్నారు.



డ్రోన్ ప్రదర్శను తిలకిస్తున్న జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి.

# నిర్లక్ష్యం పేలింది..ప్రాణాలు మింగింది..!

**- ఃకొండుపల్లి గనిలో పేలుళ్లు..- ఃకార్మికుల్లో ఒకరు మృతి..మరొకరి పరిస్థితి విషమం..!**



ప్రమాదం జరిగిన భూగర్భ గని

**తాడిపత్రి,నవంబరు26,ప్రభాతవార్త**

పెద్దవడుగూరు మండలం కొండుపల్లి వద్ద రాజాపుల్లయ్య మైన్స్‌లో ఆదివారం జరిగిన పేలుళ్లలో ఒక కార్మికుడు మృతి చెందడం, మరొకరి పరిస్థితి విషమంగా మారడం చర్చనీయాంశంగా మారింది. ప్రత్యక్ష సాక్షులు, పోలీసులు తెలిపిన మేరకు వివరాలు.. పెద్దవడుగూరు మండలం కొండుపల్లి సమీపంలోని రాజాపుల్లయ్య భూగర్భ గనిలో ప్రతి రోజు 18 మంది కూలీలు బలపం(స్టీటైట్) రాయిని వెలికి తీస్తుంటారు. యథావిధిగా విధుల్లో భాగంగా ఆదివారం కూడా కూలీలు పేలుడుకు పదార్థాలను సిద్ధం చేశారు. పేలుడు పదార్థాలను అనుసంధానం చేస్తూ కేపుల్ తీగలను భూగర్భ గని బయటికి తెచ్చి అంటించాల్సి ఉంటుంది. అయితే ప్రతి పేలుడు పదార్థానికి దేనికదే ప్రత్యేకంగా తీగలను ఏర్పాటు చేసి అక్కడే అంటించడం, కొన్ని అంటుకోకపోవడంతో వాటిని చక్కదిద్దేలోపే ముందుగా అంటించినవి పేలడంతో ఈ ప్రమాదం చోటు చేసుకున్నట్లు స్థానికులు చెబుతున్నారు. దీంతో ఘటనా స్థలంలోనే కోనాపురం గ్రామానికి చెందిన చిన్న రాముని కుమారుడు కంబగిరి స్వామి(40) ప్రాణాలు కోల్పోయాడు. అదే గ్రామానికి చెందిన రాజ్‌కుమార్ అనే కార్మికునికి రెండు కాళ్లు తెగిపోయి, చెవుల్లోంచి రక్తస్రావం అవుతుండగా ధైర్యం



కంబగిరి స్వామి మృతదేహాన్ని పరిశీలిస్తున్న ఎస్సై గురుప్రసాద్‌రెడ్డి

మిగతా 3లో...

### మీకు మేలు జరిగింటే

# 2024 ఎన్నికల్లో నన్ను గెలిపించండి

**- రెండుసార్లు ఓడిపోయిన నేను ప్రజల మధ్యే ఉన్నా..**
**ఇక్కడ ఒకసారి ఓడిపోయిన పరిటాల శ్రీరామ్ ధర్మవరం పారిపోయారు**
**- పథకాలు పొందిన వారు ఆలోచించండి - రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తిప్రకాష్‌రెడ్డి వెల్లడి**



గ్రంథాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

**అనంతపురం, నవంబర్ 26 ప్రభాతవార్త బ్యూరో**

25 ఏళ్ల పరిటాల పాలనలో ఎంత మేలు జరిగింది. నేను ఎమ్మెల్యే అయితన తర్వాత ఎంత మేలు చేశానో ఒకసారి ఆలోచించండి. నాలుగున్నరేళ్లలో మీకు మేలు జరిగింటే 2024 ఎ న్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో నన్ను గెలిపించండి అని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఆదివారం కనగానపల్లిలో గడపగడపకు మన ప్రభుత్వం, జగనన్న ప్రజా సంక్షేమ సదస్సు కార్యక్రమాలో పాల్గొన్నారు. అలాగే గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎల్ఎం ఉమాతో కలిసి గ్రంథాలయ భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ.. మాజీ మంత్రి పరిటాల సునీత కుటుంబం హయాంలో జరిగిన దుర్మార్గాలు, దోపిడీలను గమనించండి, హత్యలు, అత్యాచారాలు గమనించండి ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఇప్పుడు వైఎస్ జగన్ పాలనలో ప్రతిపక్షం వాల్లు బజార్‌లో మంచం వేసుకుని పడుకున్నా మాట్లాడే వాళ్లు లేరు. అంత ప్రశాంతంగా రాప్తాడు నియోజకవర్గం ఉంది అని ఎమ్మెల్యే వెల్లడించారు. రాప్తాడు నియోజకవర్గం రాష్ట్ర వా ్యప్తంగా అభివృద్ధికి, మంచి తనానికి చిరునామా, ప్రశాంతతకు చిరునామా. ఈ నియోజకవర్గఆనికి కానీ, జిల్లాకు కానీ ఫ్యాక్షన్ మరక అంటించిన ఆ కుటుంబం సమాధానం చె ప్పాలని ఆయన డిమాండ్ చేశారు. నేను ఎమ్మెల్యే అయిన తర్వాత నియోజకవర్గంలో ఎక్కడైనా రక్తం చుక్క పడిందా..

మిగతా 3లో...

# డ్వాక్రా సొమ్ము స్వాహా.. యానిమేటర్ చేతివాటం

**- లక్షల్లోనే గొల్లపల్లిలో గోల్‌మాల్.. - డ్వాక్రా మహిళా సభ్యులకు టోకరా - పర్యవేక్షణ లోపం అంటూ మహిళల ఆవేదన**

**గుమ్మఘట్ట, నవంబర్ 26 ప్రభాతవార్త**

డ్వాక్రా సంఘాలు అనేవి చాలా కాలం నుంచి ఉన్నదే అయితే అందులో పొదుపు రుణాలు వంటి వాటిని నిర్వహించేందుకు డిఆర్‌డిఏ గ్రామాల్లో పనిచేస్తుంది. అయితే ప్రభుత్వ సొమ్ము ప్రజలకు అందివ్వడంలో మాత్రం మధ్య వ్యక్తుల పాత్ర ఉండకూడదనేది ప్రభుత్వ ఉద్దేశ్యం. కానీ మధ్య వ్యక్తులు లేకుండా ప్రస్తుతం పనులు పూర్తవడం లేదు. ఇలా కేవలం సహకారం కోసం కొంత మందికి అవకాశం క ల్పిస్తే వారు అవకాశాన్ని ఆసరాగా చేసుకుని ప్రజలను నిలువున ముంచుతున్నారు. అనంతపురం జిల్లాలోని గుమ్మఘట్ట మండలం పరిధిలోని గొల్లపల్లి గ్రామంలో.. ఓ యానిమేటర్ డ్వాక్రా సొమ్మును కాజేసి ముప్పు తిప్పలు పెడుతోంది. వీఏఓ డ్వాక్రాలో యానిమేటర్‌గా పని చేస్తున్న అతను చేసిన పనికి డ్వాక్రా మహిళల సభ్యులు లబోదిబోమంటు న్నారు. వివరాలు.. మండల పరిధిలోని గొల్లపల్లి గ్రామంలో తేరమ్మ గ్రామైక్య సంఘంలో పనిచేస్తున్న యానిమేటర్ చేతివాటం ప్రదర్శించాడు. సుమారు 12 లక్షల రూపాయలు సొమ్ము స్వాహా చేసినట్లు తెలుస్తోంది. గొల్లపల్లిలో తేరమ్మ గ్రామైక్య సంఘం ద్వారా 65 మహిళా సంఘాలు ఉన్నాయి. దానిలోని సుమారు 18 మహిళా సంఘాల్లో స్వాహా చేశారు. పొదుపు బ్యాంకు రుణాలు నెలవారి సొమ్మును బ్యాంకులో డిపాజిట్ చేయకుండా యానిమేటర్ స్వామా చేశారని మహిళా సంఘం సభ్యులు ఫిర్యాదులు తెలిపినా మేరకు అధికారులు గ్రామంలో మహిళల ఇంటికి వె ళ్లి రుణాలు, పొదుపు తదితర లావాదేవీల సంబంధిత విషయంలో ఆరా తీయగా స్త్రీ నిధి పొదుపు బ్యాంకు రుణాలకు సంబంధించిన దాదాపు 12 లక్షల వరకు మహిళా సంఘం సభ్యుల సొమ్మును స్వాహా చేసినట్లు తేలింది. అయితే సొమ్మును స్వాహా చేసుకుని యానిమేటర్ పరారీలో ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. రెక్కాడితేకాని డొక్కాడని కష్టపడి ఎండనక, వాననక పగలనక రాత్రనక కష్టార్జితం చేసి తమపిల్లల భవిష్యత్తు కోసం మహిళలు సంఘం ద్వారా సొమ్మును పొదుపు చేసుకోవాలని ఆలోచనలతో ప్రతి నెల సొమ్ము పొదుపు అవుతుందని ఆశలతో ఉన్న మహిళలకు శాపంగా మారిపోతోంది. తమ సొమ్మును తమకు ఇవ్వాలని మహిళా సంఘాల సభ్యులు ఎదురుచూస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి డ్వాక్రా మహిళల అక్కా చెల్లెమ్మలకు ఆసరా, సున్నావడ్డీ రుణాలు, అనేటువంటి సంక్షేమ ప థకాల ద్వారా అక్కా చెల్లెళ్లకు అవినీతి రహితంగా అవకతవకలకు తావు లేకుండా నేరుగా తమ ఖాతాల్లోకే జమ చేయటం ఎంతో అదృష్టవంతులుగా భావించిన మహిళల్లో ఇటువంటి అధికారుల వల్ల నిరాశే మిగిలింది. తేరమ్మ గ్రామైక్య సంఘం



గొల్లపల్లి గ్రామంలో జరిగిన డ్వాక్రా 12 లక్షల సొమ్ము స్వాహాను ఉన్నత అధికారులు చర్యలు కోసం ఎదురు చూడాల్సిందే..

### మా పొరపాట్లు ఉన్నాయి.. కాదనలేము

**ఏరియా కోఆర్డినేటర్ గంగాధర్**

ప్రతి మూడు నెలలకు ఒకసారి లీగల్ కోఆర్డినేటర్ ద్వారా విఓ ఆడిట్ కచ్చితంగా ఉంటుంది. అవినీతి చేసిన వారికి మెమోలు జారీ చేస్తారు. 12 లక్షలు సొమ్మును యానిమేటర్ చేతివాటం వలన మహిళలు సభ్యులకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రస్తుం అతను పరారీలో ఉన్నాడు ఫోన్ ద్వారా కూడా అందుబాటులో లేని పరిస్థితి ఉన్నతాధికారుల దృష్టికి తెచ్చాము. త్వరలోనే యానిమేటర్ చేతివాటం నుంచి ప్రతి రూపాయి రికవరీ చేయిస్తాం లేకపోతే పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేయిస్తాం ఇంకొకరు ఈ విధంగా అక్రమాలకు తెరలేపకుండా చూస్తాం పర్యవేక్షణలో మా పొరపాట్లు ఉన్నాయి కాదనలేము.

## 40 ఏళ్ల టిడిపి పాలనలో హిందూపురానికి ఏమి చేశారు

- వైసిపి ప్రజాప్రతినిధుల విమర్శ



మీడియాతో మాట్లాడుతున్న వైసిపి ప్రజాప్రతినిధులు

**హిందూపురం, నవంబర్ 26 ప్రభాతవార్త**

40 ఏళ్లుగా హిందూపురంలో తామే ఎమ్మెల్యేగా గెలుస్తున్నామని చంకలు గుద్దుకుంటున్న తెలుగుదేశం పార్టీ నాయకులు ఈ ప్రాంతానికి ఏమి ఒరగబెట్టారని వైసిపి మున్సిపల్ ప్రజాప్రతినిధులు ప్రశ్నించారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం జరిగిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ పట్టణ అభివృద్ధికి ప్రత్యేకంగా ఎలాంటి నిధులు కూడా టిడిపి పాలనలో విడుదల కాలేదన్నారు. దశాబ్దాలుగా పెండింగ్‌లో వున్న రైల్వే రోడ్డు విస్తరణ పనులు తమ హయాంలోనే చేస్తున్నామని గుర్తు చేశారు. అంతేకాకుండా మున్సిపల్ కంపోస్టుయార్డు తరలింపు ప్రక్రియ కూడా వైసిపి ప్రభుత్వమే చేపట్టిందన్నారు. అనేక ఇతర అంశాలపై టిడిపి చేసిందేమి లేదని తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ఈ కార్యక్రమంలో చైర్‌పర్సన్ ఇంద్రజ, వైస్‌చైర్మన్లు బలరామిరెడ్డి జబీవుల్లా, కౌన్సిలర్లు శివకుమార్, ఆసిఫుల్లా, రోషనలి, రామచంద్ర, నాగరాజు, మల్లికార్జున, కిరోసిన్ బాబు, మహేష్, మహిళా అధ్యక్షురాలు నాగమణి, పట్టణ కన్వీనర్ బెల్లం నరేష్, నూరుల్లా, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి చేసి చూపించండి

-మున్సిపల్‌మాజీచైర్మన్ అనిల్



మాట్లాడుతున్న మున్సిపల్‌మాజీచైర్మన్

**హిందూపురం, నవంబర్ 26 ప్రభాతవార్త**

వైసిపి అధికారంలోకి వచ్చిన నాలుగున్నర ఏళ్లలో హిందూపురాన్ని ఏమి అభివృద్ధి చేయలేదని, మీ ప్రభుత్వం దిగబోయే నాలుగు నెలల్లోనైనా చేసి చూపించాలని మున్సిపల్‌మాజీ చైర్మన్ అనిల్‌కుమార్ హితవు పలికారు. స్థానిక ఎమ్మెల్యే బాలకృష్ణ నివాసం వద్ద ఆదివారం తెలుగుదేశం పార్టీ మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేసింది. అనిల్‌తో పాటు పట్టణ అధ్యక్షులు డి.రమేష్‌కుమార్ మాట్లాడుతూ రైల్వేరోడ్డు విస్తరణ పేరుతో పగలగొట్టి వదిలి వేశారన్నారు. గత టిడిపి ప్రభుత్వ హయాంలో ఎమ్మెల్యే బాలకృష్ణ మాతా శిశు సంరక్షణ కేంద్రం ఆసుపత్రి, పట్టణానికి పిఎబిఆర్‌తో కృష్ణా జలాలు, మున్సిపల్ నూతన మార్కెట్ నిర్మించారని గుర్తు చేశారు. ఇప్పటికైనా రైల్వే రోడ్డు విస్తరణ పూర్తి చేసి పోచంపల్లి కాజ్‌వే నిర్మించాలని చురకలంటించారు. ఈ కార్యక్రమంలో బిసి సెల్ రాష్ట్ర కార్యదర్శి ఆనంద్‌కుమార్ పాల్గొన్నారు.

## ఘనంగా రాజ్యాంగ దినోత్సవం



అంబేద్కర్ చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న వేణురెడ్డి

**హిందూపురం టౌన్, నవంబర్ 26 ప్రభాతవార్త**

హిందూపురం వైసిపి నియోజకవర్గం సమన్వయకర్త కార్యాలయంలో ఆదివారం 74వ భారత రాజ్యాంగ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గం సమన్వయకర్త దీపికా భర్త వేణురెడ్డి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1949లో ఇదే రోజున రాజ్యాంగం సిద్ధమైందని ప్రపంచ దేశాలకు భారత రాజ్యాంగం ఆదర్శంగా నిలిచిందని రాజ్యాంగం కల్పించిన హక్కులతో పాటు విధులను కూడా అనుసరిస్తూ జీవించడం ప్రతి ఒక్క పౌరుని బాధ్యతగా బావించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్‌వైస్‌చైర్మన్ బలరామిరెడ్డి, కౌన్సిలర్లు శివ పార్వతి, నాగరాజు, ఆసిఫ్, రామచంద్ర, మల్లికార్జున, నాగేంద్రబాబు, వైసిపి పట్టణ బి క్లాక్ కన్వీనర్ నరేష్, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మోతుకపల్లిలో కనకదాసు జయంతి వేడుకలు



వేడుకల్లో పాల్గొన్న చలపతి దంపతులు

**హిందూపురం టౌన్, నవంబర్ 26 ప్రభాతవార్త**

హిందూపురం మున్సిపాలిటీ పరిధిలోని మోతుకపల్లిలో ఆదివారం భక్త కనకదాసు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో బిజెపి నాయకులు చలపతి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. డప్పు వాయిద్యాల నడుమ నృత్యాలతో కోలాహలంగా మారింది. గ్రామాల నుండి కురుబ కులస్తులు వేడుకలకు తరలివచ్చారు.

## బిసి హాస్టల్‌లో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం



రాజ్యాంగ దినోత్సవ వేడుకల్లో మాట్లాడుతున్న దృశ్యం

**అగళి, నవంబర్ 26 ప్రభాతవార్త**

మండల కేంద్రమైన అగళి వెనుకబడిన బిసి బాలుర వసతి గృహంలో వార్డెన్ బాషా అధ్యక్షతన రాజ్యాంగ దినోత్సవం ఘనంగా జరిగింది. విద్యార్థులు ముందుగా రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వార్డెన్ మాట్లాడుతూ.. బలహీన వర్గాల కోసం వారి హక్కుల రక్షణ కోసం ప్రజలందరికీ సమాన హక్కులు ఉండాలన్న ఉద్దేశ్యంతో అంబేద్కర్ రాజ్యాంగాన్ని నిర్మించిన రోజు అని దీనిని మనందరం గౌరవించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు.

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్

- హైకోర్టు న్యాయవాది శివరామకృష్ణ



విద్యార్థులకు బహుమతులు అందిస్తున్న దృశ్యం

**పెనుకొండ, నవంబర్ 26 ప్రభాతవార్త**

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్ అని హై కోర్టు న్యాయవాది శివరామకృష్ణ అన్నారు. ఆదివారం పట్టణంలో గిరిజన బాలికల గురుకుల పాఠశాలలో బహుజన చైతన్య వేదిక, ఆల్ కౌసర్ సేవ సంస్థల ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ.. ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవం, జనవరి 26న గణతంత్ర దినోత్సవం మాత్రమే దేశ ప్రజలు జరుపుకుంటున్నారన్నారు. 2015 నవంబర్ 19న కేంద్ర ప్రభుత్వం నవంబర్ 26న రాజ్యాంగ దినోత్స వంగా ప్రకటిస్తూ గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసిందని తెలిపారు. అనంతరం భారత రాజ్యాంగంపై వ్యాసరచన పోటీల్లో ప్రతిభను కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ విజయ్‌కుమార్, బహుజన చైతన్య వేదిక గౌరవ అధ్యక్షులు వెంకటేషులు, అల్ ఆల్ కౌసర్ సేవా సంస్థ అహ్మద్, పెప్సీ నిసార్, బహుజన చైతన్య వేదిక ప్రధాన కార్యదర్శి రవికుమార్, సూరి, కార్యదర్శి రామాంజి నేయులు, నరసింహులు, రామకృష్ణ, నరసింహమూర్తి, ఆంద్రూస్, కదిరప్ప, సామాజిక కార్యకర్త మారుతి ప్రసాద్ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజ్యాంగ ఆవిర్భావ దినోత్సవం




అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న పోగాకు రామచంద్ర

**పెనుకొండ, నవంబర్ 26 ప్రభాతవార్త**

అంబేద్కర్ జీవితం నేటి యువతకు ప్రేరణ అని రాష్ట్ర వాల్మీకి కార్పోరేషన్ చైర్మన్ పోగాకు రామచంద్రా అన్నారు. ఆదివారం రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాజ్యాంగ రూపకల్పనలో కీలక పాత్ర వహించిన అంబేద్కర్‌కు నివాళిగా కేంద్ర ప్రభుత్వం నవంబర్ 26న రాజ్యాంగ రూపకల్పనలో కీలక పాత్ర వహించిన అంబేద్కర్ నివాళిగా కేంద్ర ప్రభుత్వం నవంబర్ 26న రాజ్యాంగ ఆవిర్భావ దినోత్సవంగా ప్రకటించిందన్నారు. ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవం, జనవరి 26న గణతంత్ర దినోత్సవం మాత్రమే దేశ ప్రజలు ఎక్కువగా జరుపుకుంటారని 2015 నవంబర్ 19న కేంద్ర ప్రభుత్వం నవంబర్ 26న రాజ్యాంగ దినోత్సవంగా ప్రకటిస్తూ గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసిందని తెలిపారు. రాజ్యాంగ దినోత్సవాన్ని సంవిధాన్ దివస్ అని కూడా పిలుస్తారని తెలిపారు. పేద, బడుగు వర్గాల కోసం అంబేద్కర్ ఎంతగానో శ్రమించారని ఆయన జీవితాన్ని ధార పోశారని ఆయన జీవిత చరిత్ర నేటి యువతకు ఎంతో స్పూర్తినిస్తుందని పోగాకు తెలిపారు. ఈ కార్యక్రమంలో దండోరా నాయకులు రామాంజి, నరసింహ, నారాయణ, పెద్దన్న, అమృత యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయంలో భారతరాజ్యాంగ దినోత్సవం

**చిలమత్తూరు, నవంబర్ 26 ప్రభాతవార్త**

మండల కేంద్రం లోని గ్రంథాలయం లో ఆదివారం భారత రాజ్యాంగ దినోత్సవాన్ని గ్రంథాలయ అధికారి మల్లికార్జున ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం గ్రంథాలయ అధికారి మల్లికార్జున భారత రాజ్యాంగ పీఠికను



విద్యార్థులు ప్రతిజ్ఞ చేస్తున్న దృశ్యం

పాఠకులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా దుతూ 1949 నవంబర్ 26న రాజ్యాంగసభ పీఠికను ఆమోదించగా 1950 జనవరి 26వతేదీన అమల్లోకి వచ్చిందన్నారు. అతి పెద్ద ప్రజాస్వామ్యం మనదేశమని ఒకే తాటిపైకి నడిపించే రాజ్యాంగం మనదని రాజ్యాంగం ఆమోదించి 74 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకుంటున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ, విద్యార్థులు, గ్రంథాలయ పాఠకులు, ప్రజలు పాల్గొన్నారు.

## పావగడలో భారత రాజ్యాంగ దినోత్సవం



రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ప్రతిజ్ఞ చేస్తున్న దృశ్యం

**పావగడ, నవంబర్ 26 ప్రభాతవార్త**

పావగడ తాలూకాలో నవంబర్ 26న భారత రాజ్యాంగ దినోత్సవాన్ని తహశీల్దార్ కార్యాలయంలో నిర్వహించారు. పట్టణంలోని టోల్‌గేట్ సమీపంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి దళిత సంఘాల నాయకుల ఆధ్వర్యంలో పూల మాలలు వేసి తదనంతరం తహశీల్దారు కార్యాలయంలో రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ వరదరాజులు మాట్లాడుతూ.. రాజ్యాంగంలో పొందుపరిచిన హక్కులను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాల కోసం పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తాలూకాలోని దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## వనభోజనాలకు తరలిరండి - టిడిపి

**చిలమత్తూరు, నవంబర్ 26 ప్రభాతవార్త**

హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ, ఆయన సతీమణి వసుంధరల ఆధ్వర్యంలో సోమవారం కనుమ శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయం వద్ద నిర్వహించే కార్తీక వనభోజనాలకు మండల వ్యాప్తంగా ప్రజలు తరలిరావాలని మండల టిడిపి నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోమవారం నియోజకవర్గం వ్యాప్తంగా వనభోజనాల నిర్వహణలో భాగంగా చిలమత్తూరులోని శివాలయంలో అభిషేకం, బిల్వార్చన, తులసి దామోదర పూజలు జరుగుతాయని కనుమలోని నరసింహస్వామి ఆలయంలో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు వనభోజనాలు నిర్వహిస్తామన్నారు. అనంతరం లేపాక్షిలో వీరభద్రస్వామి ఆలయంలో సాయంత్రం 5 గంటలకు కార్తీక దీపోత్సవం రాత్రి 7 గంటలకు హిందూపురంలోని ముద్దిరెడ్డిపల్లి శివాలయంలో సామూహిక జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం జరుగుతుందని వారు తెలిపారు.

## రాజ్యాంగ పరిరక్షణ మనందరి బాధ్యత

- డిఆర్ఓ కొండయ్య



పీఠిక ప్రతిజ్ఞ చేయిస్తున్న డి.ఆర్.ఓ. కొండయ్య

**పుట్టపర్తి, నవంబర్ 26, ప్రభాతవార్త**

భారత రాజ్యాంగ పరిరక్షణ మనందరి బాధ్యత అని శ్రీసత్యసాయి జిల్లా రెవెన్యూ అధికారి కొండయ్య పేర్కొన్నారు. ఆదివారం 74వ భారత రాజ్యాంగ దినోత్సవాన్ని కలెక్టరేట్‌లోని డిఆర్ఓ ఛాంబర్ నందు ఘనంగా నిర్వహించారు. తొలుత బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం డిఆర్ఓ మాట్లాడుతూ, అన్ని వర్గాల ప్రజల సంక్షేమం, అభివృద్ధి, అభ్యున్నతిని కాంక్షించి రచించిన రాజ్యాంగ గ్రంథాలన్ని నేటి దినం 1949 నవంబర్ 26న అంబేద్కర్ జాతికి అంకితం చేశారన్నారు. స్వర్గీయ బి.ఆర్.అంబేద్కర్ యొక్క సేవలను ఆయన కొనియాడారు. అనంతరం భారత రాజ్యాంగ పీఠికను ఆయన చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏఓ వెంకటనారాయణ, ఎ సెక్షన్ సూపరింటెండెంట్ఆనంద్, కలెక్టరేట్ లోని అన్ని విభాగా సూపరింటెండెంట్‌లు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

రెండు మాసాలపాటు

## వికసిత్ భారత్ సంకల్పయాత్ర

- బొంతలపల్లిలో లాంఛనంగా ప్రారంభం



పీఠిక ప్రమాణం చేయిస్తున్న ఇన్‌చార్జ్ డిపిఓ శివకుమారి

**శ్రీసత్యసాయిజిల్లా, నవంబర్ 26, ప్రభాతవార్త ప్రతినిధి:**

కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో రెండు మాసాలపాటు నిర్వహించి వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమం ఆదివారం అధికారులు లాంఛనంగా ప్రారంభించారు. పుట్టపర్తి మండలం బొంతలపల్లి గ్రామంలో భారతరాజ్యాంగ దినోత్సవం సందర్భంగా డా.బి.ఆర్.అంబేద్కర్‌చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్‌చార్జ్ పంచాయతీ అధికారి శివకుమారి, డిఆర్‌డిఏ పిడి నరసయ్య,హౌసింగ్ ఇన్‌చార్జ పిడిలు అందరిచేత రాజ్యాంగ పీఠికను ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం జిల్లా ఇన్‌చార్జ పంచాయతీ అధికారి శివకుమారి మాట్లాడుతూ, శ్రీసత్యసాయి జిల్లా వ్యాప్తంగా జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు ఆదేశాల మేరకు పుట్టపర్తి, పెనుకొండ, కదిరి, ధర్మవరం, మడకశిర డివిజన్‌లలో ప్రతి రోజు రెండు పంచాయతీల చొప్పున వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలియజేశారు. ప్రతి రోజు రెండు గ్రామాలలో 4 ప్రచార రథాలు ఎల్ఇడి ప్రొజెక్టర్ల ద్వారా కేంద్రం ద్వారా అమలౌతున్న సంక్షేమ పథకాలను వివరిస్తాయని తెలియజేశారు. అనంతరం ఆయా శాఖల ద్వారా ప్రజలకు అందిస్తున్న సంక్షేమపథకాలను, గ్రామంలో లబ్ధిపొందిన వారి వివరాలను ఈ కార్యక్రమంలో వివరించారు. అలాగే డిఎంహెచ్ఓ ఎస్.వి.కృష్ణారెడ్డి,జిల్లా వ్యవసాయాధికారి సుబ్బారావు, సర్పంచ్ శ్రీనివాసులు, ఎంపిటిసి కుళ్ళాయప్ప, గ్రామ, వార్డు సచివాలయాల నోడల్ అధికారి శివారెడ్డి, మండల నోడల్ అధికారి డా.శుభదాస్, ఎంపిడిఓ నాగేశ్వర్ రెడ్డి, ఎపిఎంఐపి పిడి సుదర్శన్, ఎంఇఓ ఖాదర్‌వలి, వెలుగు ఎపిఎం డిప్యూటీ తహశీల్దార్ రమేష్, ఐఓఆర్‌డి అశోక్‌తదితరులు గ్రామంలోని రెండవ సచివాలయం వద్ద వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లీలావతి, ఎంపిటిసి వైస్ ఎంపిపి హనుమంతరెడ్డి, ప్రభుత్వ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ దినోత్సవంపై ర్యాలీ




తహశీల్దారు కార్యాలయం ముందు అంబేద్కర్‌కు నివాళులు

**అగళి, నవంబర్ 26 ప్రభాతవార్త**

నవంబర్ 26 రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులు అగళి పుర వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహశీల్దారు కార్యాలయం వద్ద డిప్యూటీ తహశీల్దారు సుబ్బారావు ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. ముందుగా దివంగత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డిప్యూటీ తహశీల్దారు మాట్లాడుతూ.. 1949 నవంబర్ 26వ తేదిన రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకుంటామని అదే 1950 జనవరి 26వ తేది రాజా ంయగం అమల్లోకి వచ్చిందని ప్రతి పౌరునికి సమాన హక్కులు, బాధ్యతలు న్యాయం జరగాలన్న ఉద్దేశ్యంతో అంబేద్కర్ రాజ్యాంగాన్ని నిర్మించారని తెలిపారు. రాజ్యాంగం దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవడం ఆనవాయితీ అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఓ శ్రీనివాసరావు, వార్డెన్ బాషా, విఆర్ఓలు, రెవెన్యూ సిబ్బంది హాజరయ్యారు.

## ఎన్ఎన్ఎంఎస్ ఆధ్వర్యంలో పరీక్షలు



నమూనా పరీక్షను వివరిస్తున్న హెచ్ఎంలు

**అగళి, నవంబర్ 26 ప్రభాతవార్త**

అగళి ఉన్నత పాఠశాలలో 65 మంది విద్యార్థులకు ఎన్ఎన్ఎంఎస్ పరీక్షలకు సిద్ధంద అవ్వడానికి 65 మ ంది విద్యార్థులకు ముందస్తుగా శిక్షణ ఇచ్చినట్లు ప్రధానోపాధ్యాయులు చిత్ర లింగప్ప, రంగన్న, ఆధ్వర ్యంలో జరిగింది. ఈ పరీక్షల అనంతరం ఉన్నత పరీక్షలకు విద్యార్థులు సిద ం కావడానికి మాదిరి పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ పరీక్షల్లో ఉత్తీర్ణులై విద్యార్థులు తమప్రతిభను చాటాల్సిన అవసరం ఉందన్నారు.

## నేడు యధాతథంగా "స్పందన"

**పుట్టపర్తి,నవంబర్ 26, ప్రభాతవార్త**

పుట్టపర్తిలోని కలెక్టరేట్ నందు యధాతథంగా స్పందన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న శ్రీసత్యసాయిజిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు ఒక ప్రకటనలో తెలియజేశారు. అలాగే గ్రామ, మండల, డివిజన్, స్థాయిలలో కూడా ఈ స్పందన కార్యక్రమం యధావిధిగాఉంటుందని, కావున ప్రజలు తమ సమస్యలను ఉదయం 09:30 గంటల నుండి ఈ కార్యక్రమంలో అర్జీలు సమర్పించవచ్చని కలెక్టర్ సూచించారు. ప్రజలు తమ అర్జీల వెంట ఆధార్, ఫోన్ నెంబర్‌లను తప్పనిసరిగా జతచేయాలన్నారు. అలాగే పెనుకొండ సబ్ కలెక్టర్ కార్యాలయం, ధర్మవరం, కదిరి, ఆర్‌డిఓ కార్యాలయాల్లో సైతం యధావిధిగా స్పందన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు.

## భక్తి శ్రద్ధలతో పౌర్ణమి వేడుకలు



పుష్పాలంకరణలో కోన మల్లేశ్వరుడు, శివాలయంలో దీపాలు వెలిగిస్తున్న దృశ్యం

**తాడిమర్రి, నవంబర్ 26 ప్రభాతవార్త**

కార్తిక మాసం పురస్కరించుకుని కార్తిక పౌర్ణమి సందర్భంగా పలు ఆలయాల్లో భక్తులు దీపాలు వెలిగించి పౌర్ణమి వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా తాడిమర్రిలోని పురాతన కాలం నాటి శివాలయంలో దీపాలు వెలిగించి కార్తిక పౌర్ణమి పూజలు జరుపుకున్నారు. అందంగా అలంకరించిన దీపాలకు మంగళహారతులు ఇచ్చి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శివలింగానికి పంచామృతాభిషేకం నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. కోన మల్లేశ్వరస్వామి చేతుల్లోనూ, కాటి కోటేశ్వరస్వామి చేతుల్లోనూ తాడిమర్రిలోని తూర్పుముఖ ఆంజినేయస్వామి దేవలయంలోనూ లక్ష్మీనరసింహస్వామి దేవాల యంలో, కన్యకా పరమేశ్వరస్వామి దేవాలయంలో, పత్రపల్లి ఆంజినేయస్వామి దేవాలయంలో కార్తిక దీపాలను భక్తులు వెలిగించారు. ఈ సందర్భంగా కార్తిక నో ములు నిర్వహించి పొంగలి ప్రసాదాన్ని దేవుళ్లకు నైవేద్యంగా పెట్టారు.

## ప్రకృతి వ్యవసాయంపై శాస్త్రవేత్తల పర్యటన

**పుట్టపర్తి, నవంబర్ 26, ప్రభాతవార్త**

ప్రకృతి వ్యవసాయంపై ఈ నెల 27,28వ తేదీలలో గ్లోబల్ స్థాయి గుర్తింపు పొందిన శాస్త్రవేత్తల బృందం శ్రీసత్యసాయిజిల్లాలో పర్యటించనున్నట్లు విజయవాడ సాధికారత సమితి ఆదివారం ఒక ప్రకటనలో తెలియజేసింది. సోమవారం హిందూపురం మండలం చలివెందుల గ్రామంలో తొలుత ప్రకృతి వ్యవసాయం విధానంలో కీలకంగా వినియోగించి ఘన, ద్రవ జీవామృతంతో పాటు, బీజామృతం తయారుచేసే విధానాన్ని ఎపిసిఎన్ఎఫ్ అధికారులు డెమో పద్ధతి ద్వారా బృందం సభ్యులకు వివరిస్తారని, కాలినడకన గ్రామం అంతా కలియతిరిగి ఎపిసిఎన్ఎఫ్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో సమర్థవంతంగా అమలౌతున్న ఎ గ్రేడ్ ఎటిఎం వ్యవసాయ క్షేత్రాలను బృందం పరిశీలిస్తుందని, మార్గమధ్యలో రసాయన వ్యవసాయ విధానంలో సాగటు అవుతున్న క్షేత్రాలను కూడా సందర్శిస్తారన్నారు. అనంతరం ఎపిసిఎన్ఎఫ్ ప్రాజెక్టు అమలులో కీలక పాత్ర సమావేశమై ప్రకృతి వ్యవసాయంకు నాంది పలికిన విధానం,అమలు తీరు, విస్తరణ, సాధిస్తున్న ఫలితాలు, పురోగతి గురించి తెలుసుకుంటారన్నారు. రెండవ బృందం అదే రోజు పెనుకొండ మండలంలోని కొట్లపల్లి గ్రామంలోపర్యటించి ఎపిసిఎన్ఎఫ్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో రూపొందించిన ఎటిఎం, ఏ గ్రేడ్ వంటి ఆదర్శంతమైన వ్యవసాయ క్షేత్రాలను సందర్శిస్తారని, రైతు సమూహాలు, మహిళా సంఘాలు, రైతులతో శాస్త్రవేత్తలు ముచ్చటిస్తారన్నారు. రెండవ రోజు బత్తలపల్లి మండలం గంటాపురం గ్రామంలో పర్యటిస్తుందని, అక్కడ విత్తనగుళికల తయారీని డెమో ద్వారా తెలుసుకుంటుందని, ఆ తరువాత ఎటిఎం, డాట్ ప్రూఫ్‌మోడల్స్‌ను సందర్శించి రైతులతో ముచ్చటిస్తుందని, రైతు శాస్త్రవేత్తలు యువ రైతులు, రైతు పారిశ్రామిక వేత్తలు, మెంటార్‌లు, తదితర బృందాలతో మాట్లాడి ప్రకృతి వ్యవసాయ విధానాల అమలు తీరు, విస్తరణ మార్కెటింగ్ అవకాశాలు తదితర అంశాలపై చర్చిస్తారన్నారు.

## ఉచిత వైద్యశిబిరంకు అనూహ్య స్పందన

**కొత్తచెరువు, నవంబర్ 26, ప్రభాతవార్త**

మండల పరిధిలోని కొడపగానిపల్లి జడ్పిహెచ్ఎస్ పాఠశాల నందు గ్రామానికి చెందిన డా.కె.కిరణ్‌కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ ఉచిత వైద్యశిబిరానికి అనూహస్య స్పందన లభించింది. ఈ వైద్యశిబిరం నందు జనరల్ మెడిసిన్, జనరల్ ఫిజిషియన్, ల్యాప్రోస్కోపి సర్జన్ తదితర వాటికి చికిత్సలు అందించి అక్కడికక్కడే మందులు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ వైద్య శిబిరంనందు ఆయన వైద్యమిత్ర బృంద పలు రకాల రోగాలకు వైద్యసేవలు అందించారు. రెండవ సారి నిర్వహించి ఈ వైద్య శిబిరాన్ని గ్రామస్తులు పెద్ద ఎత్తు సందర్శించి సద్వినియోగం చేసుకున్నారు.

## నేడు హిందూపురంలో శాస్త్రవేత్తల పర్యటన

**హిందూపురం టౌన్, నవంబర్ 26 ప్రభాతవార్త**

హిందూపురం రూరల్ పరిధిలోని చలివెందుల గ్రామంలో సోమ, మంగళవారం రెండు రోజుల పాటు గ్లోబల్ స్థాయి గుర్తింపు పొందిన శాస్త్రవేత్తల బృందం పర్యటించనుందని ప్రకృతి వ్యవసాయం విధానంలో కీలకంగా వినియోగించే ఘన, ద్రవ జీవామృతాలతో పాటు బీజామృతం తయారు చేసే విధానం గురించి ఏపిసిఎన్ఎఫ్ అధికారులు శాస్త్రవేత్తల బృందానికి వివరించనున్నారు. ఏపి సిఎం ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో సమర్థవంతంగా అమలవుతున్న ఏ గ్రేడ్ ఎటిఎం వ్యవసాయ క్షేత్రాలను పరిశీలించనున్నారు. అదేవిధంగా రసాయన వ్యవసాయ విధానంలో సాగవుతున్న క్షేత్రాలను సందర్శిస్తారని అనంతరం ఏపి సిఎం ప్రాజెక్ట్ అమలులో కీలకపాత్ర పోషిస్తున్న మహిళా సంఘాల ప్రతినిధులతో సమావేశమై ప్రకృతి వ్యవసాయంకు నాంది పలికిన విధానం అమలు తీరు విస్తరణ సాధిస్తున్న ఫలితాలు పురోగతి గురించి తెలుసుకుంటారని రైతు సాధికార సంస్థ విజయవాడ కార్యాలయం నుండి ఒక ప్రకటన వెలువడింది.

## క్యాన్సర్ బాధితుడికి బద్దేనాయక్ ఆర్థిక సాయం



ఆర్థిక సాయం అందిస్తున్న బద్దేనాయక్

**శెట్టూరు, నవంబర్ 26 ప్రభాతవార్త**

క్యాన్సర్ బాధితుడికి శెట్టూరు మండలం మా కొడికి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హిందీ పండితుడిగా పని చేస్తున్న బద్దేనాయక్ ఆర్థిక సాయం అందించారు. ఆదివారం కళ్యాణదుర్గం పట్టణంలో ఎర్రనేల వీధికి చెందిన కె.పాతన్న క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న విషయం బ్యాంకు ఉద్యోగిలోకేష్ ద్వారా తెలుసుకున్న ఉపాధ్యాయుడు బద్దేనాయక్ ఆర్థిక సాయం చేసేందుకు ముందుకు వచ్చారు. బాధితుడితో చికిత్స విషయాలు తెలుసుకున్నారు. ప్రతి 15 రోజులకు ఒకసారి తిరుపతిలోని స్విమ్స్ ఆసుపత్రికి వెళ్లి వైద్య పరీక్షలు చేయించుకోవాలి అని వెళ్లి ప్రతిసారి స్కానింగ్, ఎక్స్‌రేలకు 10 నుంచి 15వేల వరకు ఖర్చు అవుతోందని, వైద్యం కోసం ఉన్న ఇల్లు కూడా అమ్మేశానని తెలియజేశారు. ఈ నెల 15న వైద్యపరీక్షల కోసం ఆసుపత్రికి వెళ్లాల్సింది. అయితే చేతిలో చిల్లి గవ్వ కూడా లేక పోయేసరికి ఆసుపత్రికి వెళ్లలేక బాధపడుతున్న విషయం తెలుసుకున్నారు. అనంతరం ఎర్రనేల వీధికి చెందిన బ్యాంకు ఉద్యోగి లోకేష్‌తో కలిసి ఉపాధ్యాయుడు బద్దేనాయక్ ఈ రోజు పాతన్న ఇంటికెళ్లి 15వేలు నగదుతోపాటు పండ్ల ఫలహారాలను అందజేశారు. పాతన్నకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. కుటుంబ భారాన్ని ఇతని భార్య సుశీల దోసెలు అమ్మి కుటుంబాన్ని పోషిస్తుంది. ప్రస్తుతం వీళ్ల అద్దె ఇంట్లో ఉంటున్నారు.

## రాజ్యాంగానికి తూట్లుపొడిచిన వైసీపి ప్రభుత్వం

-సర్పంచ్ మల్లెల వనిత

**బ్రహ్మసముద్రం నవంబర్ 26 ప్రభాతవార్త,**

రాజ్యాంగ రచయిత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరిగేలా అందెద్కర్ రాజ్యాంగాన్ని రచించారని యస్ కొండాపురం సర్పంచ్ మల్లెల వనిత అన్నారు.వైసీపి ప్రభుత ్వం రాజ్యాంగానికి తూట్లుపొడిచేలా సర్పంచ్‌ల నిధులు దారిమల్లించి సర్పంచ్‌లకు పవఛాయితీలలో పనులు చేయడానికి వీలులేకుండా నిదులు మల్లించి సర్పంచ్‌లకు అన్యాయంచేసి రాజ్యాంగానికి విరుద్దంగా గ్రామాలలో అబివృద్ధి చేయకుండా చేసాడని మండిపడ్డారు



# ప్రజాయుధం రాజ్యాంగం..ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి



అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే పద్మావతి,



ప్రతిజ్ఞ చేస్తున్న ఎమ్మెల్యే పద్మావతి,

బుక్కరాయసముద్రం నవంబర్ 26 ప్రభాతవార్త

విభిన్న వర్గాలకు చెందిన భారతీయులను ఒక్కటిగా ఉంచే గొప్ప గ్రంథం భారత రాజ్యాంగమని నిస్సహాయులకు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఇచ్చిన ప్రజాయుధం అని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి అన్నారు.ఆదివారం బుక్కరాయసముద్రం మండల కేంద్రంలో భారత రాజ్యాంగ ఆమోద దినోత్స వాన్ని పురస్కరించుకొని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఎమ్మెల్యే జొన్నల గడ్డ పద్మావతి నివాళులర్పించారు .

అనంతరం రాజ్యాంగ పీఠిక చదివి ప్రతి జ్ఞచేశారు.ఈ సందర్భంగ వారు మాట్లడుతూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కృషి కారణంగానే భారత పెద్ద ప్రజాస్వామ్య దేశంగా నిలిచిందన్నారు.ఆ మహ నీయుని ఆశయాలను ఆలోచ నలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రంలో అమలు చేస్తున్నారు..ఎస్సీ ,ఎస్టీ,బీసీ ,మైనార్టీలకు జగనన్న ప్రభుత్వంలో సముచిత న్యాయం జరిగిం దన్నారు. అంబేద్కర్ కల్పించిన రిజర్వేషన్‌తో ముఖ్యమంత్రి వైయస్ జగన్మో హన్‌రెడ్డి ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ ప్రజలకు అందు బాటులో ఉంటూమంచి చేసు న్నా మన్నారు.అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్తున్న జగనన్నను మరో సారి ఆశీర్వదిం చాలని కోరారు. నియో జక వర్గంలో ని ప్రజలందరికి భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి తోపాటు జడ్పిటీసీ నీలం భాస్కర్, సర్పంచు పార్వతి, ఎంపీటీసి కాలవ వెం కట లక్ష్మి,రాష్ట్ర మహిళా విభాగ కార్యదర్శి మనేరికొం దమ్మ,జెసి ఎస్ కన్వీన రు బయపరెడ్డి,మండల ఎస్సీ సెల్ కన్వీనరు వరికూటి కాటమ య్య, రోటరీ పురం గంగరాజు ,నాగరాజు,గుజ్జల పాల గుండప్ప, పూల నారా యణస్వా మి, కాలవ నారాయణ స్వామి, కోపష్కన్ మెంబర్ రశీదు, చెదుళ్ళ సర్పంచు శ్రీనివాసురెడ్డి, డీలరు భాస్కర్, గాందీనగర్ ప్రసాద్, తోపాటు పలువురు నాయకులు కార్యకర్తలు తదితిరులు పాల్గొన్నారు.

# ఆలయాల అభివృద్ధికి ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి కృషి ఎనలేనిది..!

## -ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డిను సన్మానించిన సందర్బంగా భద్రంపల్లి ఆంజినేయస్వామి ఆలయ కమిటీ సభ్యులు



ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డిను సన్మానిస్తున్న

ఉరవకొండ, నవంబర్ 26 ప్రభాతవార్త

ఉరవకొండ నియోజకవర్గంలో దేవాలయాల అభివృద్ధికి ఎమ్మెల్సీ వై.శివ రామిరెడ్డి ఎనలేని కృషి చేస్తున్నారని వజ్రకరూరు మండలంలోని వెంక టాం పల్లి పెద్దతండా గ్రామంలోని భద్రంపల్లి ఆంజినేయస్వామి ఆలయ కమిటీ సభ్యులు కొనియాడారు. కొనకొండ్ల గ్రామంలో ఎమ్మెల్సీ వై.శివరా మిరెడ్డిను ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసిన వారు భద్రంపల్లి ఆంజినే యస్వామి ఆలయ అభివృద్ధి కోసం దేవాదాయశాఖ ద్వారా సీజీఎఫ్ గ్రాంటు 60 లక్షల రూపాయలు, తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీవాణి ట్రస్టు ద్వారా మరో 10 లక్షల రూపాయలు మంజూరు చేయించినం దుకు గాను ఎ మ్మెల్సీకు షాలువాలుకప్పి పూల మాలతో ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలియ జేశారు. ఈ సందర్బంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ గ్రామంలోని అతి పురాతన ఆలయాన్ని ఆధుని కీకరించడానికి గతంలో ఎంపీ నిధులు 5 లక్షల రూపాయలు మంజూరు చేయించారని కొనియాడారు. ఈ సందర్బంగా ఎమ్మె ల్సీ వై.శివరామిరెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిళంలో అభివృద్ధి కార్యక్రమాలకు 1.25 కోట్ల రూపాయలు నిధు లు మంజూరు చేయించడం జరిగిందని చిన్నముష్టూరులోని ఆంజినే యస్వామి ఆలయ అభివృద్ధికి 27 లక్షలు, సీజీఎఫ్ గ్రాంటును మంజూరు చేయించడం జరిగిం దని వివరించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ కాలనీల్లో దేవాల యాల నిర్మాణానికి తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీవాణి ట్రస్టు ద్వారా ఒక్కో దేవాలయా నికి 10 లక్షల రూపాయల చొప్పున 12 ఆల యా లకు మంజూరు చేయించడం జరిగిం దన్నారు. ఈ కార్యక్రమం లో భద్రంపల్లి ఆంజినేయస్వామి ఆలయ కమిటీ ఛైర్మెన్ బీకా నాయక్, కమిటీ సభ్యులు తులసీదాస్‌నాయక్, లక్ష్మానాయక్, వాల్యానాయక్, ముత్యాల నా యక్, హనుమంతు నాయక్, శ్రీనివాసులు, వైసీపీ నాయకులు, మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మెన్ ఎం.వి.రమణయాదవ్, మాజీ ఎంపీపీ వి.రమణారెడ్డి, నాయకులు కాకర్ల నాగేశ్వరరావు, నెరమెట్ల తిప్పారెడ్డి, కొనకొండ్ల రామచ ంద్ర, తిరుపాల్ యాదవ్, తిప్పయ్య, లాలెప్ప తదితరులు పాల్గొన్నారు.

# పల్లె నుండి ప్రత్యక్ష రాజకీయాలలోకి గుండుమల తిప్పేస్వామి

## సరిలేరు మీకెవ్వరయ్యా గుండుమల తిప్పేస్వామి



రైతులతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ గుండుమల



తేదేపా జనసేనతో భవిష్యత్తు కార్యచరణపై చర్చిస్తూ గుండుమల

మడకశిర నవంబర్ 26 ప్రభాతవార్త; మండల పరిధిలోని మారుమూల ప్రాంతమైన గుండుమల గ్రామం నుండి గుండుమల తిప్పేస్వామి ప్రత్యక్ష రాజకీయాలలో ప్రజా సేవే లక్ష్యంగా పనిచేస్తూ ప్రజల నీరాజనాలు అందు కొంటున్నారు. గుండు మల గ్రామంలోని సామాన్య కుటుంబంలో పుట్టి కష్టప డి మంచి చదువులు చదివి తన ప్రతిభతో ప్రత్యక్ష రాజకీయాలలో ప్రవేశించారు. రాజకీ యా లలో ప్రజాసేవలో కీలక పాత్ర పోషిస్తూ ప్రజలకు చేరువ వుతూ సరిలేరు నీకెవ వ్వరయ్యా గుండుమల తిప్పేస్వామి అని ప్రజలు అంటున్నారు. నియోజకవ ర్గంలో తెలుగుదేశం పార్టీ పటిష్ఠతను పెంచుతూ తనదైన శైలిలో పార్టీలో పట్టు బిగిస్తూ కార్యకర్తల్లో నూతనోత్సాహం నింపుతూ కార్యకర్తల్లో ఐకమత్యా న్ని పెంపొందించుతూ కార్యకర్తలను కార్యసా ధకులుగా తీర్చి దిద్దడ ంలో గుండుమల సఫీకృత మవుతూ వస్తున్నారు. ఇలా నిరంతరం పార్టీ అభివృద్ధి కోసం కష్టపడుతూ తనదైన శైలిలో దూసుకుపోతున్నారు. ఒకపక్క తాను చేపట్టిన పదవులకు వన్నె తెస్తూ మరోపక్క ప్రజలతో కలిసి పార్టీ కార్య క్రమాలను ప్రజలతో కలసి విజయవంతం చేయడంలో ఇతనికి ఎవరూ సాటి రారు. కార్యకర్తలు ఎక్కడా అధైర్యపడకుండా పట్టు సడలకుండా వారిని కాపాడుకొంటూ వారిలో నూత నోత్తేజాన్ని నింపుతూ పార్టీ కోసం కష్టపడే వారికి పదవులు కట్టబెట్టేందుకు తీవ్రంగా కృషి చేశారు. సేవ అనే స్వ భావం పునికి పుచ్చుకున్న ఆయన సేవాభావం గురించి స్థానికులకు వేరే చెప్ప నక్కర లేదు. ప్రజలు ప్రమా దాల బారిన పడిన వారికి చేయూత నందించే మంచి మన సున్న మనిషే మన గుండుమల తిప్పే స్వామి. ఆయన ఆధ్వర్యంలో చేపట్టిన మడకశి రలో చేపట్టిన ఎన్టీఆర్ శతజ యంతి ఉత్సవం, ఇదేంఖర్మ, సెల్ఫీ ఛాలెంజ్, రోడ్లు సరిగా లేవని పాద యా త్రలు, ఓటరు ధృవీకరణ కార్యక్ర మాలను నిర్వహిస్తే తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమా నులు నియో జకవర్గ వ్యాప్తంగా అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయ వంతం చేశారంటే ప్రజల్లో ఇతనిపై ఎంతో అబి మానం ఉందో తెలుస్తుంది. ఏ కార్యక్రమం చేస న ప్రజల కోసమే అన్నట్లుగా గుండుమల తాపత్రయం. ఇక వచ్చే ఎన్నికల కోసం చంద్రబాబు ఐదు కోట్ల ఆంధ్రుల కోసం ప్రవేశపెట్టిన బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్ర మాన్ని తన జనస మూహంతో ఇంటింటికి వెళ్లి ప్రచారం చేశారు. పార్టీ ఆదేశా లమేరకు ఇప్పుడు జనసేనతో కలసి భవి ష్య త్తు కార్యచరణ చేస్తూ పార్టీ అభివ ృద్ధికి విజయానికి గుండుమల కృషి ఎన లేనిది. దీంతో మడకశిర నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీకి పెద్ద దిక్కై ముందుకు నడుస్తూ నడిపిస్తూ నేను సైతం అంటూ గుండుమల తిప్పేస్వామి పయనం.

# అతిపెద్ద రాజ్యాంగం భారత దేశం సొంతం - జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ



అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న వైసీపీ ప్రజా ప్రతినిధులు నేతలు

అనంతపురం సిటీ, నవంబర్ 26 ప్రభాతవార్త

ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగం భారతదేశానికి సొంతమని జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ పేర్కొన్నారు. భారత రాజ్యాంగం దినో త్స వాన్ని పురస్కరించుకుని వైసీపీ నగరాధ్యక్షులు చింతా సోమశేఖర్‌రెడ్డి ఆధ్వ ర్యంలో నగరంలోని జిల్లా పరిషత్ కార్యాలయం వద్ద ఉన్న రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిం చారు. కార్యక్రమంలో జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ, నగర మేయర్ వసీం, డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కొగటం విజయభాస్కర్‌రెడ్డి, ఎడిసిసి బ్యాంకు చైర్మన్ లిఖిత, ఆర్టిసి రీజనల్ చైర్మన్ మంజుళ తదితరులు పాల్గొ న్నారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ.. ప్రపంచానికి ఆదర్శంగా భారత రాజ్యాంగం నిలుస్తోందన్నారు. భారత రాజ్యాంగం వల్లే భారత ప్రజలంతా స్వేచ్ఛ, సమానత్వంతో జీవిస్తున్నారన్నారు. రాజ్యాంగం స్వేచ్ఛతో ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రజా సంక్షేమం, ప్రజా సాధికారత, మహిళా సంక్షేమం, గ్రామ స్వరాజ్యం స్థాపన దిశగా పయనిస్తున్నారని కొని యా డారు. కార్యక్రమంలో మార్కె ట్‌యార్డు చైర్మన్ ఫయాజ్, వక్ఫ్ బోర్డు చైర్మన్ కాగజ్‌ఫర్ రిజ్వాన్, మాజీ ఎడిసిసి బ్యాంకు చైర్మన్ పామిడి వీరాం జినేయులు, కార్పోరేటర్లు సైఫు ల్లా బేగ్, ఇషాక్, అబు సాలె హ్, కమల్ భూషణ్, జెసిఎస్ కన్వీనర్ ఆలమూరు శ్రీనివా సరెడ్డి, డైరెక్టర్ శ్రీనివాసులు, మహిళా నేతలు శ్రీదేవి, కృష్ణవే ణి, భారతి, నాయకులు గోపా ల్‌మోహన్, అనిల్‌కుమార్‌గౌడ్, సాకె కుళ్లాయిస్వామి, రామచం ద్ర, మేదర కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# చోలేమర్రిలో ప్రాచీన శాసనాలు గుర్తింపు - చారిత్రక పరిశోధకుడు మైనాస్వామి



చారిత్రక అనే వాల్లు చూపుతున్న మైనా స్వామి



చోలేమరిలో ఉన్న శాసనాలు



పెనుకొండ, నవంబర్ 26 ప్రభాతవార్త

.పెనుకొండకు 22 కిలో మీటర్ల దూరంలోని చోళే మర్రి గ్రామంలో ప్రాచీన శాసనాలు, వీర గల్లులు, వీర గల్లులపై శాసనాలు, శివలిం గముగు-నం ది విగ్రహాలను గుర్తించినట్టు ప్రముఖ చారిత్రక పరిశోధకుడు మైనా స్వామి ఆదివారం ఒక ప్రకటనలో వెల్లడించారు. క్రీస్తు శకం తొమ్మిదవ శతాబ్దంలో చోళే మర్రిలో అప్పటి పాలకులు నోలంబ పల్లవుల, బాణ-మైదంబుల మధ్య ఘోర యుద్ధం జరిగింది. హెమ్మేరు (నేటి హేమావతి) రాజధానిగా పాలించిన మహేంద్ర నోలంబాది రాజ శాసనాన్ని చోళెమర్రికి తూర్పు వైపున పొలాల్లో గ్రామస్తుల సహకారంతో కనుగొన్నట్టు పరిశోధకుడు చెప్పారు. ఆంజినేయ స్వామి గుడి వెనుకాల ఉన్న వంక గడ్డపై పెద్ద వీరగల్లు భూమిలో కూరుకుపో యింది. గుడి సమీపంలో పొలాల్లో విజయనగర స్రామాజ్య కాలం నాటి తెలుగు శాసనం ఉంది. గ్రామానికి పడమర వైపున పొలాల్లో నోలంబులు, విజయన గర కాలం నాటి వీర గల్లులు ఉన్నట్టు మైనా స్వామి పేర్కొన్నారు. కొన్ని వీరగల్లులపై శిల్పాలతోపాటు శాసనాలు ఉన్నట్టు ఆయన గుర్తించారు.

**మహేంద్ర శాసనం :** చోళే మర్రి గ్రామానికి తూర్పున గల శ్యాసనాన్ని నోలంబ పల్లవ ప్రభువు మహేంద్ర నోలంబాది రాజ(875-897)కు సంబ ంధించిన శాసనంగా గుర్తించినట్టు మైనా స్వామి చెప్పారు. ప్రాచీన కన్నడం లో గల శాసనంలో అక్షరాలు చాలా పొందికగా ఉ న్నాయి. స్వస్తి సమధిగత పంచ మహాశబ్ద పల్లవాన్వయ శ్రీపృథ్వి వల్లవ కులతిలక నోరంబాది రాజ అని శాసనం సాగుతున్నది. శాసనానికి రెండు వైపులా సమాచారం ఉంది. అయితే శాసనం రాయి సగం భూమిలో కూరుకుపోయింది. ఇలా ఉండగా తొమ్మిదవ శతాబ్దం నాటి యుద్ధ భూమి చోళే మర్రి గ్రామ పరిసరా ల్లో పునరావస్తు శాఖ తవ్వకాలు జరిపితే భూమిలో కూరుకుపోయిన ఎన్నో చారిత్రక ఆనవాళ్ల బయటపడతాయని మైనాస్వామి చెప్పారు. భావితరాలకు చారిత్రక పరిశోధకులకు చోలే మర్రి ఒక యాత్ర ప్రదేశంగా విరాజిల్లగలదని ఆయన ఆదేశించారు.

# సెల్ఫీ ఛాలెంజ్ విసరడం దురదృష్టకరం - ఎమ్మెల్యే డాక్టర్ పివి.సిద్దారెడ్డి

కదిరి, నవంబర్ 26 ప్రభాతవార్త

20 ఏళ్ల క్రితం నిర్మించిన భవనాల వద్దకు వెళ్లి టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కందికుంట వెంకట ప్రసాద్ సెల్ఫీ తీసుకుని ఛాలెంజ్ విసరడం దుర దృష్టకరమని ఎమ్మెల్యే డా.పివి.సిద్దారెడ్డి ఆరోపించారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ.. గత వారం రోజులుగా కందికుంట చేసిన అభివృద్ధి కార్య క్రమాలు బూతద్దం వేసి వెత్తుకుంటున్నారని, నిజంగానే చాలా దురదృష్ట కరమని, సెల్ఫీ తీసుకోవడం సిగ్గు చేటుఅన్నారు. కోట్లు విలువ చేసే స్థలాన్ని లారీ ఓనర్స్ అసోషియేషన్ ఉచితంగా ఇచ్చిందని గుర్తు చేశారు. మాజీ ఎమ్మెల్యే జొన్న సూర్యానారాయణ, 2 కోట్లు ఖర్చు చేసి షాది మహాల్ భవనాన్ని 90 శాతం పూర్తి చేస్తే ఖాసీం ఖాన్ అప్పట్లో మైనార్టీ వెల్ఫేర్ వారితో మాట్లాడి 40 లక్షల రూపాయల నిధులు తీసుకొచ్చారని ఎంపి ల్యాండ్స్ కింద నిధులు మంజూరు అ య్యాయని, మరికొందరు దాతలు ముందుకొచ్చి విరాలాలు అందజేసి భవనాన్ని పూర్తి చేశారని అలాంటి భవనం వద్ద సెల్ఫీ తీసుకుంటావా అని ప్రశ్నించారు.

# చరిత్ర తిరిగి రాయనున్న వైసీపీ...ఎమ్మెల్యే కాపు



గడప గడపకు పార్టీ శ్రేణులతో ఎమ్మెల్యే కాపు



ప్రజలకు సంక్షేమం వివరిస్తున్న ఎమ్మెల్యే కాపు

డి.హిరేహాళ్ నవంబరు 26 ప్రభాతవార్త

రాబోవు 2024 ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సి.ఎం. వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ మరోసారి 2019 ఎన్నికలను తిరిగి రాస్తోందని రాయదుర్గం ఎమ్మెల్యే, ప్రభుత్వవిప్ కాపు రామచంద్రారెడ్డి జోశ్యం చెప్పారు. ఆదివా రం డి.హిరేహాళ్ మండలం మురడి పంచాయతీ పరిధిలోని తమ్మేపల్లి గ్రామంలో ఎంపీడీఓ భాస్కర్‌బాబు వైకాపా మండల కన్వీనర్ వన్నూరుస్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో రాయదుర్గం మార్కె ట్‌యార్డ్ ఛైర్మెన్ బోజరాజునాయక్ తో కలసి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని ప్రజలకు అభివృద్ధి తదితర అంశాలను వివరించారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్ళి సి.ఎం. అర్హులకు అందిస్తున్న సం క్షేమ పథకాలు వివరిస్తూ జగనన్న తోనే మనందరి బతుకులు బాగుప డుతా యని గత ఎన్నికల మెనిఫేస్టోలో ఇచ్చిన హామీలు 99 శాతం నెరవేర్చి అవ్వ, తాతలకు, అక్క, చెల్లెమ్మలకు, విద్యార్థులకు అన్ని సామాజిక వర్గాలకు ఇచ్చి న హామీలను నెరవేర్చారని తెలిపారు. రాష్ట్ర ప్రజల అభివృద్ధి కోసం మీ బిడ్డ మన సి.ఎం. అహర్నిషలు ఆలోచిస్తూ సంక్షేమం అందిస్తూ బడుగు, బలహీన వర్గాల వారిని విద్య, వైద్య, ఆర్థిక, రాజకీయ రంగాలందు అభివృ ద్ధికి పెద్దపీట వేసిన ఘనత మన జగనన్నదేనని వచ్చే ఎన్నికల్లో మరోసారి మీ బిడ్డను సి.ఎం.గా ఆశీర్వదించాలని ఆయన ఈ సందర్భంగా ప్రజలను కోరా రు. సి.ఎం. తన బాధ్యతను తూచాతప్పక పాటిస్తూ కుల, మత, రాజకీయ పార్టీల కతీతంగా అర్హులందరికీ ప్రభుత్వ పథకాలతో చేయూత నిస్తూ ఆదరి స్తున్న జగనన్నను మరువకూడదని మీ ఓటుతో వైసీపీని అఖండ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే కాపు ప్రజలకు తెలిపారు. గడప గడపకు పథకాలు అందాయని మరింత అభివృద్ధి కోసం వచ్చే ఎన్నికల్లో జగన్ ప్రభుత్వం ప్రజల అండతో 175 స్థానాల్లో గెలుపొంది తిరుగులేని పార్టీగా నిలుస్తోందని ఇప్పటికే ప్రజల నుండి వస్తున్న విశేష స్పందనే అందుకు నిదర్శనమని ఎమ్మెల్యే కాపు చేప్పారు. ఎవో కొన్ని సాంకేతిక పరమైన కారణాలతో సంక్షేమ పథకాలు అందని లబ్ధిదారులకు సాంకేతిక ఇబ్బందులను తొలగించి ప్రభుత్వ పథకాలు అందేలా పాలనా పరమైన చర్యలు చేపడుతామని ఎబ్మెల్యే వివరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశిల్దారు బసవ కుమార్, పాలనాధికారి బలరా ంరావు, ఎస్.ఐ.రంగ దుయాదవ్, పంచాయతీ కార్యదర్శి సోమనాథ్, సర్పం చిలు గంగప్ప, మల్లికార్జున, పరమేశ్వర్, హనుమం తరెడ్డి, వైకాపా జిల్లా ఉపాధ్యక్షులు రాళ్ళ తిమ్మారెడ్డి, జిల్లా ఎగ్జిక్యూటివ్ సభ్యులు బసవరాజు, రుద్రేష్, హనుమంతరెడ్డి, విద్యాకమిటీ ఛైర్మెన్ తొండ వెంకటే శులు, యాదవ సంఘ: అధ్యక్షులు సురేష్‌యాదవ్, పార్టీ శ్రేణులు సింగాడి మంజునాథ్, నల్లబడ్ల వంద్రప్ప, సోమన్న, నాగరాజు, సురేష్, పెద్ద ఆంజనేయులు, సంజీవ కుమార్, నాగయ్య, ఖాశీంపీర, మల్లప్ప, బొమ్మన్న, చింతపండు ఆంజన ేయులు, గంగప్ప, శివకుమార్, రాజురెడ్డి, బీమరెడ్డి, ప్రకాష్‌రెడ్డి, జయరాం రెడ్డి, రవికుమార్, హనుమంతప్ప, చిన్న ఆంజనేయ, నారాయ ణప్ప, హనుమంతరాయుడు, చిదానంద, గొర్రెల నారాయణ, జయరా ములు, పి.హనుమంతరాయుడు, రమేష్, కొమారి, శంకరప్ప, సచివాయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

# పేదల పక్షపాతి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి - ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి



గడపగడపకు మన ప్రభుత్వం కార్య క్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి

కొత్తచెరువు, నవంబర్ 26, ప్రభాతవార్త

వైసిపి ప్రభుత్వం గత నాలుగున్నర సంవత్సరాలుగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తూ పేదల పక్షపాతిగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నిలిచారని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి తెలిపారు. ఆదివారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు కొత్తచెరువులోని బ్రాహ్మణవీధి, గాంధీనగర్, బుక్కపట్నం రోడ్డు, పాత తహశీల్దార్ కార్యాలయం, గాంధీనగర్ తదితర ప్రాంతాలలో ఎమ్మెల్యే స్థానిక నాయ కులు, కార్యకర్తలతో కలసి గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు.గడపగడపకు వెళ్ళి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల అమలుతీరును అడిగి తెలుసుకొని సంక్షేమ పథకాలకు అర్హులై ఉండి రాని వారు ఉంటే వారికి తక్షణమే ఆ పథకాలు అమలయ్యే విధంగా చర్యలు తీసు కుంటామన్నారు. కులమతాలు, పార్టీలకు అతీతంగా ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందించడం జరిగిందని, ఈ సంక్షేమ పథకా లు కొనసాగాలంటే మరో మారు ముఖ్య మంత్రిగా జగోన్మహన్ రెడ్డి, ఎమ్మెల్యేగా తనను ఆశీర్వది ంచాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జ్వాలాతోరణం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కేతిరెడ్డి



జ్వాలా తోరణం వెలిగిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి



స్వామివారి పల్లకిని మోస్తున్న ఎమ్మెల్యే

తాడిపత్రిఅర్బన్, నవంబర్ 26 ప్రభాతవార్త

కార్తీకపౌర్ణమిని పురస్కరించుకుని పట్టణ సమీపంలోని పెన్నానది తీరాన వెలసిన శ్రీబుగ్గరామలింగేశ్వరస్వామి ఆలయం ఆవరణలో ఆదివారం రాత్రి నిర్వహించిన జ్వాలాతోరణం కార్యక్రమ వానికి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా ఎమ్మెల్యేకు ఆలయ అర్చకులు, ఆలయ కమిటీ చైర్మన్, సభ్యులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన జ్వాలాతోరణం వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనం తరం స్వామివారి పల్లకిని మోశారు. అదేవిధంగా ఆలయంలోని శ్రీబుగ్గ రామలి ంగేశ్వరస్వామిని, శ్రీరాజరాజేశ్వరిదేవి అమ్మవారిని దర్శిం చుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అర్చకులు ఎమ్మె ల్యేను శాలువాతో సత్కరించి స్వామివారి తీర్థప్రసాదాలను అందచేసి ఆశీర్వ చనం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ పివిఎస్ ఆంజనేయులు, సభ్యు లు రమేష్, అంబటి రాఘ వేంద్రారెడ్డి, హరిప్రసాద్, అర్చకులు శంకర య్యశర్మ, గిరిశర్మ, నందుస్వామి, రామ కృష్ణశర్మ, మహేష్‌శర్మ, రవి శర్మ, తేజస్వామి, గంగాధర్‌శర్మ, ఆలయ సిబ్బంది ఆదినారాయణరెడ్డి, పెద్దఎత్తున భక్తులు పాల్గొన్నారు.

# ఎక్కడ చూసినా జగన్ నాయకత్వాన్ని బలపరుస్తున్నారు

## - రాప్తాడులో 25వేలకుపైగా మెజార్టీతో గెలుస్తాం..

## - తోపుదుర్తి గ్రామంలో ఇల్లు పట్టాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి





గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్న ప్రకాష్‌రెడ్డి దృశ్యాలు

రాప్తాడు, నవంబర్ 26 ప్రభాతవార్త

దేశ చరిత్రలో ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా వైఎస్.జగన్ మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ, బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి చెందాయి. గ్రామాల్లో గడపగ డపకు తిరుగుతుంటే ఎక్కడ చూసినా వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి బలపరు స్తున్నారని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి తెలిపారు. ఆదివారం రాప్తాడు మండలం పాలచర్ల గ్రామంలో గడపగడపకు మన ప్రభు త్వం కార్యక్రమాన్ని చేపట్టారు. అధికారులు, సచివాలయ ఉద్యోగులు, స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే ఇంటింటా తిరిగారు. వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆయా కుటుంబాలకు కలిగిన లబ్దిని వివరిస్తూ లబ్ది పత్రాలను అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పాలచర్ల గ్రామంలో సరాసరి ప్రతి ఇంటికీ రెండు నుంచి రెండున్నర లక్షల రూపాయ లు దాకా వివిధ పథకాల ద్వారా లబ్ది జరిగిందన్నారు. వైయస్ జగన్‌మో హన్‌రెడ్డి వచ్చిన తర్వాత ఈ గ్రామానికి సంబంధించి భోగినేపల్లి ఆయకట్టుకు హంద్రీనీవా నీళ్లు వచ్చాయి. దీంతో భూగర్భ జలాలు పెరిగి పేరూరు ఆయకట్టు కింద బీడుగా ఉన్న 3700 ఎకరాల భూములు ఈ రోజు సస్య శ్యామలం అయ్యాయి. నియోజకవర్గంలో ఎక్కడి వెళ్లినా వైఎస్. జగన్‌మో హన్‌రెడ్డి నాయకత్వాన్ని బలపరుస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో రాప్తాడులో 25వేలకు పైగా మెజార్టీతో గెలుస్తాం. రాష్ట్రంలో 150 సీట్లకు పైగా వైఎస్ ఆర్‌సిపి జెండా ఎగరవేయబోతున్నాం అని ధీమా వ్యక్తం చేశారు. ప్రపంచంలోనే అతి పెద్ద రాజ్యాంగం మన భారత రాజ్యాంగం ఆమోద దినోత్సవం సందర్భంగా రాప్తాడు మండలం పాలచర్ల గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబ ేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘ నివాళులు అర్పించిన అనంతరం ప్రజలందరికీ భారత రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి తెలిపారు. ఆత్మకూరు మండలం తోపుదుర్తి గ్రామంలో 137 మందికి ఇళ్ల పట్టాలను ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, బోయ గిరిజమ్మ చేతుల మీదుగా పంపిణీ చేశారు. కనకదాస్ జయంతి సందర్భంగా రాప్తాడు మండలం భోగినేపల్లి గ్రామంలో కనకదాస్ విగ్రహానికి పూలమాలవేసి నివాళుల ు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీ నర్లు, ఎంపిపిలు, జడ్పిట ిసిలు, వైస్ ఎంపిపిలు, ఎంపిటిసిలు, సర్పంచుల, చైర్మన్లు, వైరెక్టర్లు, గృహ సారధులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, స్టోర్ డీలర్లు, మండల నాయకులు, కార్యకర్తలు, సచివాలయం సిబ్బంది, వాలెంటీర్లు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# బిటిపిలో 6.44 లక్షల చేప పిల్లలను విడుదల చేసిన విప్ కాపు



బిటిపిలో చేపపిల్లలను వదులుతున్న విప్ కాపు రామచంద్రారెడ్డి

గుమ్మఘట్ట, నవంబర్ 26 ప్రభాతవార్త

మండల పరిధిలోని బైరవాని తిప్ప ప్రాజెక్టులో ఆదివారం ప్రభుత్వ విప్ రాయదుర్గం శాసనసభ్యులు కాపు రామచం ద్రారెడ్డి, డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ఫిషరీస్ ఎన్.చంద్రశేఖర్‌రెడ్డి, సుమారు 6.44 లక్షల చేప పిల్లల ను విడుదల చేశారు. ఈ సందర్భ ంగా ఆయన మాట్లాడు తూ.. రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకా రుల కుటుంబాల్లో వెలుగులు నింపి వారి జీవన విధానంలో మార్పు తీసుకొచ్చేందుకు ప్రతి ఏటా ఉచితంగా చేప పిల్లలు విడుదల చేస్తున్నామన్నారు. గుమ్మఘట్ట మండలం కర్ణాటక సరిహద్దు ప్రాంతంలో ఉన్నటువంటి కరువు ప్రాంతం ఈ ప్రాంతంలో బైరవానితిప్ప ప్రాజెక్టు ఉండడం మనం ధన్యులము ప్రాజెక్టు సాగునీటి ద్వారా రెండు నియోజకవర్గ ప్రజలకు రెండు మండలాల ప్రజలకు అనుకూలంగా రెండు కాలువల ద్వారా సాగునీటిని అందించటం చాలా అదృష్టం. ఈ చెరువులో చేప పిల్లలను వదలడం కూడా చాలా సంతోషంగా ఉంది. మత్స్యకారుల కుటుంబాల్లో ఆనందం చూడడమే మా ధ్యేయంగా భావిస్తున్నామన్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి వరుసగా బైరవాని తిప్ప ప్రాజెక్టు చెరువులోనికి లక్షల్లోని చేప పిల్లలను వదులుతున్నాము, ఇది కేవలం వైసీపీ ప్రభుత్వంతోనే సాధ్యమవుతు ందన్నారు. ఈ కార్యక్రమంలో ఎడ్డిఓ లక్ష్మీ నారాయణ పిఎబిఆర్ ఎడ్డిఓ బాబునాయక్, అనంతపురం జిల్లా గ్రీవెన్స్ అధ్యక్షులు మండల కన్వీనర్ గౌని లక్ష్మీకాంతరెడ్డి, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి బిటిపి గోవిందు, ప్రతా ప్‌రెడ్డి, సర్పంచులు ఉమేష్, రమేష్, రాజేష్, బెలోడు రామాంజినేయులు, మాజీ సర్పంచు చిత్ర శేఖరప్ప, ఎంపిటిసిలు వైసీపీ నేతలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే సీఎం జగన్ లక్ష్యం - రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి



నూతన గ్రంథాలయ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

కనగానపల్లి, నవంబర్ 26 ప్రభాతవార్త

మతాలకు, కులాలకు, పార్టీలక తీత ంగా ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అం దించడమే ధ్యేయంగా రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పని చేస్తున్నారని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. అలాగే మండల కేంద్రంలో 40 లక్షల రూపా యల వ్యయంతో నిర్మించిన నూతన గ్రం థాలయ భవనాన్ని ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి ప్రారంభించారు. అనంతరం గ్రామంలో ప్ర తి ఇంటికి వెళ్లి సంక్షేమ పథకాల అందు తున్నాయా లేదా అడిగి తెలు సుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. జన్మభూమి క మిటీ లు ఏర్పాటు చేసి సంక్షేమ పథకాలన్నీ టిడిపి నాయకులు, కార్యకర్తలు దోచు కున్నారని విమర్శించారు. 2019 నుంచి దాదాపు నాలుగున్నర సంవ త్సర కాలంలో లక్షల క ఓ ట్ల రూపా యలు దళారీ వ్యవస్థ లేకుండా నేరుగా సచివాలయ వ్యవస్థ వాలెంటీర్ ద్వారా సంక్షేమ పథకాలు లబ్దిదారులకు నేరుగా అకౌంట్‌లో చేరుతున్నాయని అన్నారు. గత ప్రభుత్వాన్ని ఇప్పుడు బేరీజు చేసుకుని చూడాలని అన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం పాటుపడే జగన్‌మోహన్‌రెడ్డిని అలాగే రాప్తాడు నియోజకవర్గ అభివృద్ధి కోసం పాటు పడే తమను ప్రనజలు ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వైకాపా కన్వీనర్ మామిళ్లపల్లి అమర్ నాథ్‌రెడ్డి, సింగిల్ విండో ప్రెసిడెంట్ వలగొండ భాస్కర్, జడ్పిటిసి మారుతి ప్రసాద్, ఎంపిపి భాగ్యమ్మ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఉ మా మోహా న్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ కార్యదర్శి రమా, గ్రంథాలయ అధికారి గోవిందు, పంచాయితీ కార్యదర్శి సుధాకర్‌రెడ్డి, సచివాలయ సిబ్బంది, వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.